# పచ్చని చెట్లను కూడా వదలని వైసీపీ నాయకులు

**- అడ్డుకున్న తేదేపా సర్పంచు మంజుపై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం**
**- పోలీసులు చర్యలు తీసుకోకపోతే ప్రైవేట్ కేసు వేస్తా.. - మంత్రి ఉషాశ్రీ చరణ్ కార్యకర్తలను నాయకులు రెచ్చగొట్టడం మానుకో**
**- తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్**

రొద్దం, మార్చి 6 ప్రభాతవార్త


సర్పంచు మంజును పరామర్శిస్తున్న నియోజకవర్గ తేదేపా అభ్యర్థి సవిత మాధవనాయుడు

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల బీదనపల్లి గ్రామంలో గ్రామ కంఠం ఆధ్వర్యంలో ఉనన చింత చెట్టును వైసీపీ నాయకులు రూల్స్ ధిక్కరించి అధికారులతో అనుమతులు పొందామంటూ చెట్టును కొట్టబోతే అడ్డుకున్న తెలుగుదేశం సర్పంచు మంజుపై దాడికి పాల్పడ్డారు. దాడిలో గాయపడి చికిత్స పొందడం కోసం ఆసుపత్రికి వెళ్తుండగా మళ్లీ దాడి చేశారు. అనంతరం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి సర్పంచు మంజును పరామర్శించారు. అనంతరం మీడియాతో సవితమ్మ మాట్లాడుతూ.. రోజురోజుకీ వైసీపీ నాయకులు ఆగడాలు మితిమీరి పోతున్నాయని ఆఖరికి పచ్చని చెట్లను కూడా నరికి వేస్తున్నారని బీదానపల్లిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉన్న చింత చెట్టును కొట్టి వేస్తుండగా అడ్డుకన్న సర్పంచు మంజుపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోకపోతే కచ్చితంగా ప్రైవేట్ కేసును వేస్తానని మంత్రి ఉషాశ్రీ చరణ్ కార్యకర్తలను, నాయకులను రెచ్చగొట్టడం మానుకోవాలని లేకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రామగిరి, మార్చి 6 ప్రభాతవార్త


మహిళా ఎంపిపిని సన్మానిస్తున్న అంగన్‌వాడీలు

మండలకేంద్రమైన రామగిరిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమావేశమై అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి మాట్లాడారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాభవాని మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించారని, ఆడ పిల్లలను చిన్న చూపు చూడకుండా వారిని చదివించుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎంపిపినాగమ్మను శాలువకప్పి పూలమాలతో సత్కరించారు.

# కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

అగళి, మార్చి 6 ప్రభాతవార్త


కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థిగా సుధాకర్ పోటీ చేయబోతున్నారు. సుధాకర్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు దేవరాజ్, మారుతి, సన్నప్ప, కరియన్న అనేవారు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశ్వారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గురించి వివరించారు. అందుకే మరొకసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# అనంతపురం ఎంపిగా అవకాశం ఇవ్వండి

**- టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి**

గుంతకల్లు, మార్చి 6 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్ కృష్ణారెడ్డి

అనంతపురం ఎంపిగా తనకు అవకాశం కల్పించాలని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి టిడిపి అధినాయకత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక హ్యూమన్‌రైట్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1991 నుండి టిడిపి అభ్యున్నతి కోసం పనిచేశానని తెలిపారు. తెలుగు విద్యార్థి, తెలుగుయువత, లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన అధినేత చంద్రబాబునాయుడు ఎంపిగా అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతపురం పార్లమెంట్ సగ్మెంట్‌లో బిసి సామాజికవర్గం అత్యధికంగా వున్నారని వాల్మీకి సామాజికవర్గమైన తనకు టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఉర్దూ జూనియర్ కళాశాలను ప్రారంభించాలి

గుంతకల్లు. మార్చి 6 ప్రభాతవార్త

పట్టణంలోని ఉర్దూ కళాశాలను వెంటనే ప్రారంభించాలని ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు వినోద్, ఎఐవైఎఫ్ పట్టణ నాయకులు నందకిషోర్ అన్నారు. బుధవారం ఎస్‌జెపి పాఠశాల నుండి ఉర్దూ కళాశాల వరకు విద్యార్థి యువజన నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 5 కోట్ల వ్యయంతో నిర్మించిన కళాశాల ప్రారంభానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. దీంతో కళాశాలలో వున్న విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు తదితర విలువైన సామాగ్రిని దొంగలు ఎత్తుకెళుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు నిర్లక్ష్యం వీడాలని ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని కళాశాల ప్రారంభానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పట్టణాధ్యక్షులు శివమణి, సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు చంద్ర, రోహిత్, మస్తాన్, రాజేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో అమరావతిని విజయవంతం చేయండి

గుంతకల్లు, మార్చి 6 ప్రభాతవార్త


కరపత్రాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

ఈ నెల 9న తలపెట్టిన ఛలో అమరావతి వికలాంగుల మహాగర్జన ను విజయవంతం చేయాలని ఎంఎస్‌పి నాయకులు నరసింహులు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో అమరావతి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఛలో అమరావతి కార్యక్రమం తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత, భారతి, పద్మమ్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సర్పంచును పరామర్శించిన బికె

రొద్దం, మార్చి 6 ప్రభాతవార్త


చికిత్స పొందుతున్న సర్పంచు మంజూను పరామర్శిస్తున్న సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బి.కె.పార్థసారధి

పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం బీదానపల్లి గ్రామంలో గ్రామకంఠం ఆధ్వర్యంలో ఉన్న చింత చెట్టును వైసీపీ నాయకులు రూల్స్ దిక్కరించి ఫారెస్ట్ అధికారులతో అనుమతులు పొందామని చెప్పి చెట్టును కొట్టడానికి ప్రయత్నించారు. దీతో అక్కడున్న తెలుగుదేశం పార్టీ సర్పంచు మంజు అడ్డుకోబోతే అతనిపై దాడి చేసి గాయపర్చారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి పెనుకొండ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా అక్కడికి వెళ్లి సర్పంచు మంజును శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి పరామర్శించారు. ఆయనతోపాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మిడ్‌పెన్నార్ పూర్తి చేస్తాం

**- మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ**

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త



గుత్తిన మున్సిపాలిటీకి ప్రధాన తాగునీటి వనరైన మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్‌ను త్వరలో పూర్తి చేస్తామని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ స్పష్టం చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నీటి ప్రాజెక్ట్ పట్ల ఎమ్మెల్యే వైవిఆర్‌పై జనసేన నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. 175 కోట్లతో చేపట్టిన ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎమ్మెల్యే వైవిఆర్ చొరవ తీసుకుని సదరు కంపెనీకి 40 కోట్ల వరకు బిల్లులు చెల్లించేలా కృషి చేశారన్నారు. సదరు కంపెనీ వారు పనులను అర్ధాంతరంగా ఆపివేయడంతో సమస్య ఉత్పన్నమైందన్నారు. త్వరలో ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియచేశారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె వివరించారు.

# చలివేంద్రం ప్రారంభం

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని గాంధీచౌక్ వద్ద బుధవారం వైఎస్ఇఎస్ యువశక్తి కంప్యూటర్ సంస్థ నిర్వాహకులు అరుణ్‌రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు యువత ముందుకు రావడం స్వాగతిస్తున్నామన్నారు. తక్కువ ఫీజుతో కంప్యూటర్ విద్య అందించడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి సత్యనారాయణ, సునీల్, గురు, అబ్దుల్, అమర్, చంద్ర, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త


విజేతలను సత్కరిస్తున్న దృశ్యం

పట్టణానికి చెందిన సాయి స్పోర్ట్స్ అకాడమి తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడంతో వారిని ఘనంగా సత్కరించారు. బుధవారం పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి వారిని ఘనంగా ఊరేగించారు. స్థానిక గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల పాండిచ్చేరిలో జరిగిన ఖేలో ఇండియా కార్యక్రమంలో జాతీయ స్థాయిలో బంగారు పతకం పొందిన పూజిత, రజత పతకం పొందిన సానియా, క్యాంస్య పతకం పొందిన కరిష్మలను అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి, సిఎస్ఐ ఎంబిఎ కళశాల కరస్పాండెంట్ రసెల్‌కిరణ్, కెకె మెమోరియల్ హైస్కూల్ కరస్పాండెంట్ చైతన్యలు వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన ఈ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రైవేటువిద్యాసంస్థలనిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తాం

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త


బిజెపి నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

మాజీ సైనికుల సంక్షేమానికి తమ వంతు కర్తవ్యంగా సహకారం అందించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర నాయకులు చిరంజీవిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో బుధవారం మాజీ సైనికుల కమిటీ అధ్యక్షులు రామ్మూర్తి ఆధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ భవన నిర్మాణం కోసంన చిరంజీవిరెడ్డి 30 వేలు, తిమ్మారెడ్డి 20 వేలు, జిల్లా ఉపాధ్యక్షులు ఓబులయ్య 5 వేల రూపాయలు అందచేశారు. ప్రభుత్వ పరంగా మాజీ సైనికులకు రావాల్సిన పథకాలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు బాలకృష్ణ, నారాయణరెడ్డి, గంగరాజు, వెంకప్ప, వీరోజి, లక్ష్మయ్య, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎండీయూ వాహనం ద్వారా నిత్యవసరాల పంపిణీను తనిఖీ చేసిన జేసీ

**- ఆపరేటర్లు లబ్దిదారుల నుండి సేకరించే ధరల గూర్చి ఆరా**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త

పట్టణంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్‌కార్డు లబ్దిదారులకు జరుగుతున్న నిత్యవసరాల పంపిణీ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ బుధవారం తనిఖీ చేశారు. పట్టణంలోని వాహనం ఏఎన్15108ను తనిఖీ చేసిన జేసీ ఈసీలు అంటే ఫోర్టిఫైడ్ రైస్, ఆర్జీ పప్పు, చక్కెర, రాగి పిండిని లబ్దిదారులకు ఎలా, ఎంత ధరలకు పంపిణీ చేస్తున్నారన్న విషయమై ఆరా తీశారు. ఈసీల నాణ్యత గూర్చి తెలుసుకున్నారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్ ఉన్నారు.


**ఎండీయూ వాహనాన్ని తనిఖీ చేస్తున్న జేసీ కేతన్‌గార్గ్**

# పేకాట మాజీ మంత్రి వద్దంటూ నిరసన

గుంతకల్లు, మార్చి 6 ప్రభాతవార్త


ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న తెలుగుయువత నాయకులు

టిడిపిలో చేరిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గానికి వద్దంటూ బుధవారం తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ సర్కిల్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు మధు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురుబ సురేష్‌లు మాట్లాడుతూ వైసిపిలో వున్నప్పుడు గుమ్మనూరు జయరాం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అసభ్యకరంగా దూషించిన వ్యక్తి అని గుర్తు చేశారు. గుంతకల్లు టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయన మంత్రిగా వున్నప్పుడు పక్క జిల్లాలో పేకాట మంత్రిగా ముద్ర వేసుకుని లిక్కర్‌తో పాటు అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు. అంతకుముందు ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందీశ్వర్, సురేంద్ర, తలారి శివ, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

**కష్టపడిన వారిని అధినాయకత్వం గుర్తించాలి :** పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేసి కష్టపడిన వారిని టిడిపి అధినాయకత్వం గుర్తించాలని ఆ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికారప్రతినిధి జింకల జగన్నాథ్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయిస్తు పార్టీకి భారీగా నష్టం జరుగుతుందని పార్టీని నమ్ముకున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు టికెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దశరథరామ్, నియోజకవర్గం అధ్యక్షులు చికెన్ జగన్నాథ్, నాయకులు చిన్న యల్లప్ప, మహాదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న సీయం జగన్..!

**- ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ దస్తావేజుల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


రిజిస్ట్రేషన్ దస్తావేజు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మహిళా సాధికారతకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని పెంచి ధైర్యంగా స్వశక్తితో జీవించే ఆత్మస్థైరాన్ని కల్పించారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని మినీ పంక్షన్ హాల్‌లో బుధవారం మధ్యాన్నం జరిగిన కార్యక్రమంలో ఆయన నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం లబ్దిదారులకు ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ దస్తావేజులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇంటిస్థలాలు ఇవ్వడమే కాకుండా వాటిని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఆస్తిహక్కు దస్తావేజులను అందిస్తుండటం చారిత్రాత్మకం అన్నారు. ప్రభుత్వం చేయించి ఇచ్చిన రిజిస్ట్రేషన్ దస్తావేజులను బ్యాంకులో పెట్టి రుణాలు పొందడం, అవసర అయినపుడు అమ్ముకోవడానికి సర్వ హక్కులు లబ్దిదారులకు కల్పించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవిబాయి, సర్పంచులు మోనలిసా, జగదీష్, సురేంద్ర, కవితబాయి, ఎంపీటీసీ ఫిరోజ్‌బాను, ఎంపీడీఓ విజయలలిత, ఈఓఆర్‌డీ సదాశివ, కార్యదర్శి శ్రీధర్, నాయకులు వెంకటరెడ్డి, ఉస్మాన్, ఖాజాపీరా, రాజు, వీరభద్రగౌడ్, బాబు, రవిరెడ్డి, సంజప్ప, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులతో కలిసి సీయం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం :** మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి రైతులతో కలిసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పంటనష్ట పరిహారాన్ని జమ చేసిన సందర్బంగా వజ్రకరూరు మండల కేంద్రంలో జరిగిన రైతుల సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సీయం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు 1294 కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు. ఇందులో అనంతపురం జిలాలకు 356 కోట్ల రూపాయలు, ఉరవకొండ నియోజకవర్గానికి 37 కోట్ల రూపాయలు, వజ్రకరూరు మండలానికి 17 కోట్లు వచ్చిందన్నారు.

# కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి..!

**-పీసీసీ అధికార ప్రతినిధి పొడపాటి రామానాయుడు**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ అధికార ప్రతినిధి పొడపాటి రామానాయుడు

కాంగ్రెస్ కూటమి నుండి పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల విజయానికి కృషి చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పొడపాటి రామానాయుడు అన్నారు. పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత ఆయన తనను అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్, పీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిల రెడ్డి, మీడియా చైర్మెన్ తులసిరెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకె శైలజనాధ్, డీసీసీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకముంచి రాష్ట్రస్థాయిలో అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించినందుకుగాను సదా రుణపడి ఉంటానన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. తాను గత 2018 నుండి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్తానాన్ని ప్రారంభించడం జరిగిందని 2019 ఎన్నికల్లో ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేసి 2020లో డీసీసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. 2023లో కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా విశేష సేవలందించినట్లు తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రం నుండి మెజార్టీ శాసన సభ్యులను గెలిపించడమే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రేగటి చెన్నప్ప, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి అబ్బాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీన, వజ్రకరూరు, కూడేరు, విడపనకల్లు మండలాల కన్వీనర్లు శ్రీకాంత్ వర్మ, నారాయణస్వామి యాదవ్, రాముడు, హిదయత్‌ఖాన్, డి.రవి, హనుమంతు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పి.రాము తదితరులు పాల్గొన్నారు.

# కాచికుంట వెంకటేష్‌ను సన్మానించిన ఎంపిడిఓ


కాచికుంట వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నకాచికుంట వెంకటేష్ ఇటీవల ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బంగారమ్మ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది కాచికుంట వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో ఎంపిడిఓ బంగారమ్మ మాట్లాడుతూ.. ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్‌గా కాచికుంట వెంకటేష్‌కు ఉత్తమ అవార్డు రావడం ఎంతో సంతోషంగాఉందని, ప్రతి ఒక్కరూ అతనిని ఆదర్శంగా తీసుకుని నిబద్ధతతో ఉపాధి కూలీలకు పనులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి నారాయణప్ప, ఈసీ లక్ష్మానాయక్, ఎపిఓ భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్లు పవిత్ర దాస్, శ్రీనివాసులు, తిరుమలగౌడ్, లో కేష్, సతీష్, బాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని కాచికుంట వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల ప్రవర్తనా నియామావళికి అనుగుణంగా నడుచుకోవాలి

**-రాజకీయ పార్టీలతో సమావేశంలో జేసీ, నియోజకవర్గ ఆర్వో కేతన్‌గార్గ్**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్

సార్వత్రిక ఎన్నికల షెడ్యుల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు అందుకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని జిల్లా జయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ అన్నారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషన్ సూచనలను పాటించాల్సి ఉంటుందని ఎద్దైనా సమస్య ఉంటే ఆర్వో దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ ముఖ్యమైనదని నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఒకటికి రెండు సార్లు జాగ్రత్తలు తీసుకొని ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈవీఎంల వెరిఫికేషన్ జిల్లా కేంద్రంలో జరిగిందని నోటిఫికేషన్ విడుదల కాగానే నియోజకవర్గంలో జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకై ఆర్వో కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తాన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయన్నారు. ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబూషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ శిరీష, తహశీల్దార్లు శ్రీనివాసులు, దస్తగిరి, మహమ్మద్ రఫీ, హరినాథ్, రత్నరాధిక, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకులు హరిప్రసాద్, వైసీపీ నాయకులు బసన , కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, సీపీఎం నాయకులు మధుసూదన్, బీఎస్పీ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాగులపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

**- ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే తనయుడు పయ్యావుల విక్రమసింహా**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమసింహా

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమసింహా 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన గ్రామానికి చేరుకోగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఆయనకు హారతులిచ్చి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన పయ్యావుల విక్రమసింహా కరపత్రాలు పంచుతూ రాష్ట్రంలో టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే ఆరు గ్యారంటీలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పయ్యావుల కేశవ్‌కు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడితోనే సాధ్యమని అన్నారు.

# అభివృద్ధి కావాలంటే టిడిపి రావాలి

**- ఎన్నిక్కల ప్రచారంలో పరిటాల జ్ఞాన**


ధర్మవరం రూరల్, మార్చి 6 ప్రభాతవార్త


మహిళలతో మాట్లాడుతున్న పరిటాల జ్ఞాన

రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే తెలుగు దేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన అభిప్రాయ పడ్డారు. 13వ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. యాదవ వీధి, బ్రాహ్మణ వీధి తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. కాలనీలోకి వచ్చిన పరిటాల జ్ఞానకి స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఇప్పటికే ఈ పథకాలు అన్ని వర్గాలకు చేరువయ్యాయని అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్‌ప్రజలకు బాగా చేరువయ్యారని, కార్యకర్తల్లో ఒక ధైర్యం నింపారని అన్నారు. మహిళల కోసం ఆయన ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రణాళిక చేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును మరోసారి సీఎం చేసుకోవడానికి అలాగే పరిటాల శ్రీరామ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండి - బిజెవిపిఎస్

పెనుకొండ, మార్చి 6 ప్రభాతవార్త


ఆహ్వాన పత్రికలు విడుదలచేస్తున్న కమిటీ సభ్యులు

మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండని బిజెవిపిఎస్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ భోగ చెరువు వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ మహాధ్యాన యోగేశ్వర మూర్తి శివరాత్రి ఉత్సవ కార్యక్రమాలు 6వ తేది నుంచి ప్రారంభమవుతాయన్నారు. 6వ తేది నుంచి 8వ తేది వరకు 3 రోజులపాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 2018లో శివరాత్రి పర్వదినాన మహాధ్యాన యోగేశ్వర మూర్తికి ప్రాణ ప్రతిష్ట చేశామన్నారు. ఐదు సంవత్సరాలుగా మహాశివరాత్రి కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు 6న శివరాత్రి పూజా కార్యక్రమానికి అంకురార్పణ, 7వ తేది గణపతి హోమంతో ప్రారంభమై రుద్రాభిషేకం, నవగ్రహ హోమం, మహా సుదర్శన హోమంతో రెండవ రోజు ముగుస్తుందన్నారు. 8వ తేది శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి స్వామికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించబడునన్నారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి పటిష్ట చర్యలు..!

**-85 సంవత్సరాలు వయసుగల వృద్ధులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం -విలేఖరుల సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్, ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ అన్నారు. బుధవారం మధ్యాన్నం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో జనవరి 5వ తేదీ నాటికి 2,22,723 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 1,09,905 మంది, మహిళా ఓటర్లు 1,12,788 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 30 మంది ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాలు ఉండగా అదనంగా మరో 4 పోలింగ్ కేంద్రాలను కలపగా వాటి సంఖ్య 263కు చేరిందన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలను 32 సెక్టార్లు, 32 రూట్లుగా విభజించడం జరిగిందని 8 నుండి 13 పోలింగ్ స్టేషన్ల వరకు ఒక సెక్టార్‌లో ఉంటాయన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)ను ఎంపీడీఓలు బాధ్యత వహిస్తారని వారి పరిధిలో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, చెక్‌పోస్టులలో వాహన తనిఖీలు జరుగుతాయని అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించడానికి ఎక్స్‌పెండీచర్ మానిటరింగ్ టీమ్ పనిచేస్తుందన్నారు. పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఓట్ల లెక్కింపు జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూలో జరుగుతుందన్నారు. అసెంబ్లీ, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయని ఇందుకోసం ప్రతి పోలింగ్ కేంద్రాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌లో అన్ని సౌకర్యాలతో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. 85 సంవత్సరాల వయసుగల వృద్ధులు, మంచానికే పరిమితమైన దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని వారు 12డి ఫారమ్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారు ఇంటినుంచే ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం కల్పిస్తామని ఇందుకోసం హోమ్ ఓటింగ్ టీమ్‌ను సెక్టార్ స్థాయిలో నియమిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లు దాదాపు 2,500 నుండి 3,000లోపు ఉంటారని అంచనా ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆర్వో కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్, మీడియా మానిటరింగ్ సెల్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని జేసీ కేతన్‌గార్గ్ తెలిపారు. ఎన్నికలు సుబుద్భావ వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ శిరీష, ఉరవకొండ తహశీల్దార్ శ్రీనివాసులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలను సమీష్టిగా విజయవంతం చేద్దాం..!

**-సమన్వయ సమావేశంలో అధికారులతో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతన్న ఆర్డీఓ జె.రవీంద్ర

చంద్రమౌళీశ్వరస్వామి (కరిబసవస్వామి) బ్రహ్మోత్సవాలను సమీష్టిగా విజయవంతం చేద్దామని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈనెల 14వ తేదీ నుండి 21తేదీ వరకు జరుగనున్న ఉరవకొండలోని గవిమఠ స్థిత చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం బుధవారం పట్టణంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన జరుగగా తహశీల్దార్ శ్రీనివాసులు గవిమఠం సహాయ కమీషనర్, మేనేజర్ చిట్టెమ్మ, యుపీఎస్ సీఐ తిమ్మయ్య యాదవ్, ఎంపీడీఓ అమృత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా 19వ తేదీన జరిగే బ్రహ్మరథోత్సవరోజు దాదాపు లక్షమందివరకు ప్రజలుపాల్గొనే అవకాశాలుంటాయని అంచనాలు ఉన్నాయని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ సౌకర్యం తదితరాలు కల్పించాలని ఆర్డీఓ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచే ఉచిత వైద్య శిబిరం, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. 20న లంకాదహనం రోజు బాణాసంచా పేల్చడానికి అనుభవజ్ఞులను రప్పిస్తున్నామని పోలీసుశాఖ సహకరిస్తే కార్యక్రమం కల్లు మిరమిట్లు గొలిపేలా నిర్వహిస్తామని మఠం సహాయ కమీషనర్ చిట్టెమ్మ అన్నారు. బ్రహ్మోత్సవాల్లో అగ్నిప్రమాదాలు జరుగకుండా ప్రధానంగా లంకాదహనం రోజు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక వాహనాన్ని 108 అంబులెన్స్‌ను అందుబాటులో పెట్టుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వస్తే తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## ఉరవకొండ చేరిన అణగారిన వర్గాల హక్కుల సాధన బస్సు యాత్ర

**-స్వాగతం పలికిన డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త



ఉరవకొండలో బస్సు యాత్రను జండా ఊపి ప్రారంభిస్తున్న డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్

అణగారిన వర్గాల హక్కుల సాధనకై ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య జిల్లాలో చేపట్టిన బస్సు యాత్ర బుధవారం ఉరవకొండ చేరింది. ఉదయం బస్సు యాత్ర ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మద్దలచెరువు మల్లి ఆధ్వర్యంలో ఉరవకొండకు చేరగా డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ ఇతర నాయకులతో కలిసి స్వాగతం పలికారు. క్లాక్ టవర్ కూడలిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోతున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి చెందలేదని వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీల కోసం రూపొందించబడిన 27 పథకాలను రద్దు చేయడం చాలా దారుణమన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులపట్ల దాడులు, దౌర్జన్యాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, భూములను లాక్కొని వారిపైనే కేసులు పెడుతున్నారని వాపోయారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పాలచర్ల ముత్యాలు, జిల్లా అధ్యక్షులు పెద్దిరాజు, అనంతపురం పార్లమెంటు అధ్యక్షులు చిరంజీవి, జై భీమ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకులేడు ఓబులేసు, ఎంఆర్‌పీఎస్ నాయకులు రామకృష్ణ, రంగనాధ, నాగభూషణం, డీజీహెచ్ఎస్ఎస్ నాయకులు సోమశేఖర్, విద్యార్థి సంఘాల నాయకులు మధు ప్రసాద్, రాజశేఖర్, జనసేన నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**-ఆటో ప్రమాదంలో గాయపడ్డ వారిని దగ్గరుండి ఆసుపత్రికి తరలింపు**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


క్షతగాత్రులను దగ్గరుండి ఆసుపత్రికి పంపుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని గుంతకల్లు రోడ్డు సెబ్ కార్యాలయం సమీపంలో బుధవారం మధ్యాన్నం ఆటో ఒకటి బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న పది మందికి పైగా ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో వజ్రకరూరులో ఒక సభలో పాల్గొనడానికిగాను అటుగా వెళుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రమాదాన్ని చూసి చలించిపోయి తన గన్‌మెన్, పీఏల సహాయంతో క్షతగాత్రులను ప్రైవేటు వాహనాల్లో దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వాసుపత్రి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. అదేక్రమంలో పోలీసు అధికారులతో మాట్లాడిన ఆయన ఘటనపై వివరాలు సేకరించి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలో ఎన్నికలు జరుగనున్న వేళ నిత్యం సభలు, సమావేశాలు, ప్రచారాలతో ఎంతో బిజీగా గడుపుతున్న వై.విశ్వేశ్వరరెడ్డి రోడ్డు ప్రమాదాన్ని గమనించి దగ్గరుండి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి తన గొప్ప మనసును మరొకమారు చాటుకోవడం విశేషంగా చెప్పాలి.

## ఆవు ఢీకొని బోల్తాపడ్డ ఆటో..!

**-ఒకరి మృతి, 10 మందికి గాయాలు, నలుగురు జిల్లా కేంద్రానికి తరలింపు**

**-గుంతకల్లు రోడ్డులో సెబ్ కార్యాలయం ముందు ఘటన -గాయపడిన వారందరూ వజ్రకరూరు మండలం పందికుంట గ్రామస్థులు**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


చికిత్స పొందుతూ మృతి చెందిన వద్దే వెంకట్రాముడు,తీవ్రంగా గాయపడిన నారాయణస్వామి, గాయపడిన చిన్నారి మల్లేశ్వరి


గాయపడిన గౌరమ్మ, ఎర్రమ్మ

వేగంగా వెళుతున్న ఆటోను అటుగా వచ్చిన ఆవు ఒకటి బలంగా ఢీకొనడంతో సదరు ఆటో బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న 10 మందికిపైగా గాయపడిన ఘటన పట్టణంలోని గుంతకల్లు రోడ్డు సెబ్ కార్యాలయం ముందు బుధవారం మధ్యాన్నం చోటు చేసుకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పందికుంట గ్రామానికి చెందిన వద్దే వెంకట్రాముడు (55) అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాధితులు, స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... వజ్రకరూరు మండలం పందికుంట గ్రామానికి చెందిన కొందరు కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామంలో గృహ ప్రవేశానికి వెళ్లి స్వగ్రామానికి ఆటోలో తిరుగు పయణమయ్యారు. వారి ప్రయాణిస్తున్న ఆటో సెబ్ కార్యాలయం వద్దకు చేరుకోగానే అటుగా వచ్చిన ఆవు ఒకటి పరుగున వచ్చి వేగంగా వెళుతున్న ఆటోను ఢీకొంది. దీంతో ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న పందికుంట గ్రామానికి చెందిన వద్దే వెంకట్రాముడు, హెచ్.నారాయణస్వామి, గొల్ల నారాయణస్వామి, హనుమక్క, ఎర్రమ్మ, శివమ్మ, హనుమక్క, గౌరమ్మ, బాలిక మల్లేశ్వరి తదితరులు గాయపడ్డారు. వారిని హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన వద్దే వెంకట్రాముడు, హెచ్.నారాయణస్వామి, గొల్ల నారాయణస్వామి, హనుమక్కలను మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనల మేరకు 108 వాహనాల్లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. వద్దే వెంకట్రాముడు అనంతపురంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటన ఆరా తీస్తున్నారు.

## ఉరవకొండ యుపీఎస్ సీఐగా యం.సురేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

**-ఉన్నఫలంగా వీఆర్‌కు ప్రస్తుత సీఐ తిమ్మయ్య యాదవ్**

**-త్వరలో ఎన్నికలు జరుగనున్నవేళ అనూహ్య పరిణామం**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త


బాధ్యతలు చేపట్టిన యుపీఎస్ సీఐ సురేష్‌బాబు

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఎవ్వరూ ఊహించని విధంగా స్టేషన్‌కు నూతన సీఐగా యం.సురేష్‌బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న యం.తిమ్మయ్య యాదవ్‌ను వీఆర్‌కు పంపారు. యం.తిమ్మయ్య యాదవ్ గత ఏడాది నవంబర్‌లో ఇక్కడ సీఐగా బాధ్యతలు చేపట్టగా కేవలం నాలుగు నెలలకే ఆయన స్థానంలో మరొకరిని నియమించి ఆయన్ను వీఆర్‌కు పంపడంపై సర్వత్రా ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది. బదిలీ ఉత్తర్వులు వెలువడిన రోజే కొత్త సీఐ బాధ్యతలు చేపట్టడం కూడా విశేషంగా చెప్పాలి. నూతన సీఐ యం.సురేష్‌బాబు మడకశిర నుండి ఇక్కడికి బదిలీపైరాగా సిబ్బంది స్వాగతం పలికారు.

## 9న జరిగే ఛలో అమరావతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-కరపత్రాలు విడుదల చేసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు**

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త

ఈనెల 9వ తేదీన మాదిగ రిజర్వేషన్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే ఛలో అమరావతి కార్యక్రమానికి దళితులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఉపాధ్యక్షులు కొత్తకోట ఎర్రిస్వామి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిధిగృహం ఆవరణంలో బుధవారం వారు ఛలో అమరావతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఎల్లప్ప, వీహెచ్‌పీఎస్ నాయకులు నాగేంద్ర, మస్తాన్, చంద్రమౌళి నాయక్, వలి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**- మడకశిర వైకాపా సమన్వయ కర్త ఈరలక్కప్ప**

గుడిబండ, మార్చి 6 ప్రభాతవార్త


చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం


కార్యక్రమానికి హాజరైన నాయకులు, మహిళలు

మండల కేంద్రంలో వైఎస్ఆర్ సిపి ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి.శివకుమార్, మండల కన్వీనర్ డిఎల్.యంంజార్‌గౌడ్, మాజీ మంత్రి నర్సేగౌడ్, పరిశీలకులు పోగుల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడకశిర వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ.. మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారని కావున మహిళలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. తదనంతరం దాదాపు ఆరు కోట్ల రూపాయల చెక్కును గ్రామ సంఘాల మహిళలకు అందజేశారు. అలాగే మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, ఎంపిడిఓ బంగారమ్మ, ఏపిఎం ముత్యాలప్ప, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, ఈఓఆర్డి నాగరాజునాయక్ తదితర సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, మహిళలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో నారా లోకేష్ కు ఘన స్వాగతం

పుట్టపర్తి రూరల్, మార్చి 06 ప్రభాతవార్త


సత్యసాయి చిత్రపటంతో స్వాగతం పలుకుతున్న పల్లె

సత్యసాయి జిల్లాలో మూడురోజుల పర్యటనలో భాగంగా టిడిపి శంఖారావం కార్యక్రమానికి బుధవావం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న టిడిపి జతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు జిల్లానాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం 6:10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంకు నారా లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ బాబుకు ఘన స్వాగతం పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇంచార్జిమాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాజీ మంత్రి, పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్, జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్యెల్యే పార్థసారథి, కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌లు ఘన స్వాగతం పలికారు. నారాలోకేష్‌కు పుష్ప గుచ్చం అందించి శాలువాలతో సన్మానించిన పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహుకరించారు. ఆయనకు టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ,రాష్ట్ర మీడియా కన్వీనర్ బివి వెంకటరాముడు,జస్వంత్,కాపుకార్పోరేషన్ రాష్ట్రడైరెక్టర్ రాయల్ మురళీ,ఐటిడిపి నాయకులు బాలాజీ,పాండు,భాను,హరి తెలుగుయువత రాష్ట్రఉపాధ్యక్షులు, వెంకటప్ప, సోమశేఖర్, రామాంజి. పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు ఆరు మండలాల కన్వీనర్‌లు,కౌన్సిలర్‌లు,టిడిపి అభిమానులు పుష్పగుచ్చం అందించి ఘనస్వాగతం పలికారు.

## శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి.

**- మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి**


పుట్టపర్తి టౌన్, మార్చి 06, ప్రభాతవార్త


పల్లె రఘునాథ్‌రెడ్డి ఫైల్‌ఫోటో

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జిల్లాలో చేపడుతున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం టిడిపి కార్యలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం హిందూపురం,మడకశిర,పెనుకొండ నియోజకవర్గ కేంద్రాలలో శంఖారావం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.అలాగే 8వ తేది పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో శంఖారావం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.అక్కడి నుండి సాయంత్రం కదిరిలో చేపట్టె కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారన్నారు. ఈనెల 8వ తేదిన కొత్తచెరువు లో 11:00 గంటలకు శంఖారావం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గవలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంస్థల నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యలని పిలుపునిచ్చారు.ఈప్పటికే కొత్తచెరువు పట్టణ కేంద్రంలోని ధర్మవరం వెళ్లె ప్రధాన రహదారి పక్కన శంఖారావం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు.

## ఇండియా పోస్టల్ బాంగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**అమరావురం, మార్చ్ 6,ప్రభాతవార్త:**


పోస్టల్ సేవలపై అవగాహన దృశ్యం

ఇండియా పోస్టల్ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియా పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో అర్థిక,అక్షర సత్య మరియు పోస్టల్ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రామ ప్రజలకు పోస్టల్ బ్యాంక్ పొదుపు మరియు పెట్టుబడి పథకాల గురించి తెలియజేయడం జరిగింది.అలాగే ప్రమాధ భీమా గురించి ప్రజలకు వివరించడం జరిగింది.కేవలం 520 రూపాలయ వార్షిక చెల్లింపుతో 10 లక్షల భీమా పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాలుకూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మధుసూదన్,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ నవిన్ మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాను నష్టపరిహారం విడుదల


ప్రత్యేక ప్రసారాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు

పుట్టపర్తి, మార్చి 06, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను కారణంగా పంట నష్ట పోయిన రైతున్నల ఖాతాలకు నేరుగా పంట నష్టపరిహారం అందించే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నందు బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయిజిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, హుడా ఛైర్మన్ లక్ష్మినరసయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ రెడ్డి, మున్సిపల్‌వైస్ ఛైర్మన్ శ్రీలక్ష్మి, తిప్పన్న నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కరువు మండలాలుగా ప్రకటించిన 21 మండలాల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ జిల్లా వ్యాప్తంగా 1,17,005 మంది రైతుల ఖాతాలలోకి రూ.105.03 కోట్లు లబ్ధి పొదతున్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు మెగా చెక్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ జెడి పద్మమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎపిఎంఐపి పిడి సుందర్శన్, ఎడిఎ సనావుల్లా, లబ్ధి పొందుతున్న పలువురు రైతులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్‌కు అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 06, ప్రభావార్త ప్రతినిధి:

వంట గ్యాస్ సిలిండర్‌పై బిల్లులో ఉన్న మొత్తం కంటే అధికంగాచార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాలు నందు పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి తో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహజంచారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, కొందరు గ్యాస్ డిలవరీ బాయ్స్, కొంత మంది ఏజెన్సీ నిర్వహకులు గోడౌన్ల నుడి డిలవరి పాయింట్ దూరంగా ఉందని, ఇతర కారణాలతోరవాణా చార్జీలు కూడా చెల్లించాలంటూ వినియోగదారుల వద్ద అదనపు యొత్తాన్ని వసూలుచేస్తున్నారు. రూ.50 నుండి రూ.100ల దాకా అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా పౌరసరఫరాల అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా డిప్యూటీ తహశీల్దార్లు, ఎంపిడిఓలు ఈ అంశంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అన్నికంపెనీల గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లకు అధిక ధర వసూలు చేయరాదని గతంలో ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, డిలవరీ బాయ్స్ అదనంగా చార్జీలు వసూలు చేస్తే జిల్లా పౌరసరఫరాల అధికారికి గాని, లేదా సంబంధిత ఏజెన్సీ యాజమాన్యాలకు ఫిర్యాదు చేయాలని , ఫిర్యాదు రుజువైతే చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌జె.రత్నకర్

పుట్టపర్తి రూరల్ 06 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి సన్నిధి ప్రశాంతినిలయంకు విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నకర్ పెర్కొన్నారు.బుధవారం సాయిసన్నిధికి విచ్చేసే వృద్దులు,వికాలంగుల సౌకర్యార్థం 12 సీట్లు గల ప్రత్యేక వాహనాన్ని ఆయన ప్రారంభించారు.గణేష్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో పుజలు నిర్వహించి నూతన వాహనం ప్రారంభించారు.

## పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీషర్

**అమరాపురం, మార్చి 6,ప్రభాతవార్త:**


మాట్లాడుతున్న ఆర్ఓ దృశ్యం

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మడకశిర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆధికారి గౌరి శంకర్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ వెంకటసుబ్బయ్య సమక్షంలో హేమావతి, కెంకర, ఊదుగూరు, కాచికుంట,అమరాపురం పోలింగ్ స్టేషన్‌లతో పాటు అదనంగా కోరేవు గ్రామంలో ఏర్పాటు చేయాల్సిన పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి ఎన్నికలకు ఏలాంటి ఇబబనంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో,ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏ గ్రామంలోనైనా గాని ఎన్నికల నియామలి అమలులో వచ్చిన సమయంలో గ్రామంలో రాజకీయ పార్టిలు ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంగించిన ఏడల తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.అదేవింధంగా గ్రామాల్లో కూడా ప్రత్యేక నిఘా బృందాలు పర్యటిస్తున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గిరియప్ప,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

